ఓటరు జాబితాను కట్టుదిట్టంగా చేపట్టాలి

- రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

వీసీలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు, ఎన్నికల అధికారులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 21: స్పెషల్ సమ్మరీ రివిజన్-2025, స్వీప్ కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను కట్టుదిట్టంగా చేపడుతూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవసహాయం హాజరయ్యారు. అదనపు కలెక్టర్ సీతారామారావు మాట్లాడుతూ జిల్లాలో డీఆర్‌డీఏ అధికారిని స్వీప్ నోడల్ అధికారిగా నియమించామని, జిల్లా వ్యాప్తంగా స్వీప్ యాక్టివిటీస్ చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని కొల్లాపూర్, అచ్చంపేట ప్రాంతాల్లోని చెంచు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఎన్ఎస్ఎస్ క్యాంప్‌ల ద్వారా ఎన్నికలకు సంబంధించిన పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులను ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. వీసీలో స్వీప్ నోడల్ అధికారి డీఆర్‌డీఏ చిన్న ఓబులేసు, ఆర్డీవోలు మాధవి, సురేశ్, జిల్లా ఎన్నికల సూపరింటెండెంట్ రవికుమార్ పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారుదాం

- డీఎస్పీ శ్రీనివాసులు

అచ్చంపేట : రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

అచ్చంపేట/అచ్చంపేటరూరల్, అక్టోబర్ 21 : ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలుగా మారాలని అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అచ్చంపేట పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో లయన్స్‌క్లబ్ అచ్చంపేట, తలసేమియా సంస్థ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ ప్రారంభించారు. శిబిరంలో దాదాపు 137మంది రక్తదానం చేశారు. అచ్చంపేట, అమ్రాబాద్ సీఐలు రవీందర్, శంకర్, అచ్చంపేట, సిద్దాపూర్, ఉప్పునుంతల ఎస్సైలు రమేశ్, పవన్‌కుమార్, వెంకట్‌రెడ్డి, కానిస్టేబుళ్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అనంతరం లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఉప్పునుంతల, సిద్దాపూర్, పదర, అచ్చంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల నుంచి యువకులు రక్తదానం చేశారు. రక్తదానంచేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. అదేవిధంగా మండలంలోని సిద్దాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాల యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారని ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. సింగారం గ్రామానికి చెందిన యువకులు అజయ్‌కుమార్, రాజేందర్, రమేశ్, సురేశ్ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో సీఐ రవీందర్, జోన్ చైర్మన్ శ్రీనివాస్, లయన్స్ క్లబ్ అచ్చంపేట అధ్యక్షుడు వెంకటేశ్, కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి శివశంకర్, ప్రోగ్రాం ఇన్‌చార్జి బాలాజి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మల్లేశ్, నరేశ్, వినోద్, నరేందర్, గణేశ్, రమేశ్, ప్రవీణ్‌కుమార్, నాయకులు రామనాథం, గోపాల్‌రెడ్డి, కాశన్న యాదవ్, వెంకటయ్య, రాములు, సక్రు, ఎస్సైలు పవన్‌కుమార్, రమేశ్, ఇందిర, పోలీస్ సిబ్బంది, నాయకులు రామనాథం, బాలాజి, రాములు పాల్గొన్నారు.

రైతులు యాజమాన్య పద్ధతులను పాటించాలి

అచ్చంపేటరూరల్, అక్టోబర్ 21 : అధిక వర్షాల కారణంగా వేరుకుళ్లు, ఆకు ముడత పురుగు, అగ్గి తెగుళ్లు సోకే అవకాశం ఉందని వేరు శనగ, వరి పంటలను సాగు చేసిన రైతులు యాజమాన్య పద్ధతులను పాటించాలని మండల వ్యవసాయాధికారి కృష్ణయ్య సూచించారు. సోమవారం మండలంలోని బుడ్డతండా, చందాపూర్ శివారులో వేరుశనగ, వరి పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య, రైతు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు

మాట్లాడుతున్న ఎస్సై రామన్‌గౌడ్

పెంట్లవెల్లి, అక్టోబర్ 21 : మండలంలోని పెంట్లవెల్లి, జటప్రోల్, కొండూరు, శింగవరం గ్రామాల సమీపంలోని వాగుల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పెంట్లవెల్లి ఎస్సై రామన్‌గౌడ్ అన్నారు. కొండూరు గ్రామ సమీపంలోని వాగు నుంచి కొందరు రాత్రి వేళల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారనే విషయం తెలియడంతో ఆదివారం రాత్రి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకోవడంతో అక్కడి నుంచి ఇసుక మాఫియా దళారులు పరారయ్యారని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

9 మేకలు మృతి

వెల్దండ, అక్టోబర్ 21 : మండల కేంద్రానికి చెందిన సైదమ్మ పొలంలో గుర్తు తెలియని జంతువు దాడిలో మేకలు మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకున్నది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం తన వ్యవసాయం పొలంలోని మేకల పాకలో ఉన్న 9 మేకలను గుర్తు తెలియని జంతువు దాడి చేసి పీక్కు తిన్నది. దీంతో బాధిత రైతు ఫిర్యాదు మేరకు జిల్లా అటవీ శాఖ అధికారి కురుమూర్తి ఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన మేకలను పరిశీలించారు. అడవి జంతువు జాడలను పరిశీలించారు. మేకల విలువ రూ.లక్ష ఉంటుందని బాధిత రైతు తెలిపారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ లలిత ఉన్నారు.

SHRIRAM Finance
వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	TS18T6040	ESCORTS 439 DS (BRAND NAME POWERTRAC) BSIIIA	2020

పై వాహనం తేది : 22-10-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
H.No. 9-47,9-48,9-49, 1st Floor, Vasavi Padmavathi Complex, పుల్లారెడ్డి హాస్పిటల్ ప్రక్కన, నాగర్‌కర్నూల్. 9542518656

SRI BRAMARAMBIKA MALLIKARJUNA SWAMY COLLEGE OF EDUCATION (B.Ed)
(Sponsored & Managed by Osmania Graduates Association & Exhibition Society, Hyd.)
(Affiliated to Palamuru University, Approved by NCTE, Recog. by Govt of T.G)
KALWAKURTHY, NAGARKURNOOL (Dist.) – 509324. Ph:08549-295754
Websites : www.sbmscoe.com
EMPLOYMENT NOTIFICATION
Applications are invited from qualified candidates for the following posts:
(1) Pedagogy subjects: (a) English - 01 (b) Physical Science - 01
Qualifications : Master Degree in Concern Subjects with 55% of Marks and 55% makrs in M.Ed. with NET/SLET/Ph.D
(2) Perspectives in Education : 01
Qualifications : Master Degree in Social Science with 55% of Marks and 55% marks in M.Ed. with NET/SLET/Ph.D
Note:- Preference will be given for experienced condidates for all Posts.
The Eligible Candidates can send their applications forms to the college along with a set of Xerox copies & two passport size photos on or before 10-11-2024.
For further details you may contact :-
Dr. Mohammad, Principal 9959939322, 9440007608
Dr. P.RATNAKAR, Hony.Secretary 9393674180

పేరుకుపోయిన మురుగుకాల్వలు

- ప్రబలనున్న అంటురోగాలు
- పట్టించుకోని అధికారులు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు

కోడేరులోని 2,3వ వార్డుల్లో మురుగుకాల్వలు

కోడేరు, అక్టోబర్ 21 : మండల కేంద్రంలో, బాడుగదిన్నె గ్రామాల్లో మురుగుకాల్వల్లో చెత్తా చెదారం పేరుకుపోయి అంటురోగాలు ప్రబలే అవకాశాలున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీళ్లు ప్రవహించడంతో మురుగుకాల్వలు అంతర్గతరోడ్లు బురద పేరు కొని దుర్వాసన వెదజల్లు తున్నదని వారు పేర్కొన్నారు. వర్షపు నీటికి వర్థాలన్నీ కొట్టుకువచ్చి మురుగుకాల్వల్లో పేరుపోయినా పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదన్నారు. కొన్ని ప్రాంతాల్లో వర్షపు నీళ్లు నిల్వ ఉన్న చోట చెత్త చెదారం పేరు కొని అందులో పందులు స్వైరవిహారం చేస్తున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఓ పక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్ పేరుతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నా ఆయా గ్రామాల్లో మాత్రం అధికారులకు అవేవీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వానకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతుంటే మరో పక్క అధికారులు పారిశుధ్యం పనులపై నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు అంటు రోగాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సర్పంచులు పదవిలో ఉన్నప్పుడు ప్రజలు సమస్యలపై వివరిస్తే వెంటనే చర్యలు తీసుకు నేవారని, ఇప్పుడు ప్రత్యేకాధికారుల పాలన వచ్చినం దున అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు. బాడుగదిన్నె పంచాయతీ కార్యదర్శికి పారిశుధ్యం పనులు చేపట్టాలని ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో శ్రావణ్ కుమార్‌ను సంప్రదించగా ఆయా గ్రామాల్లో వెంటనే పారిశుధ్యం పనులను చేపట్టి రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

ప్రజల భద్రతకు పోలీసుల భరోసా

- పోలీస్ అమరవీరులకు నివాళులర్పించిన కలెక్టర్, ఎస్పీ

నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎస్పీ, పోలీసులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 21 : దేశాన్ని కాపాడేవారు సైనిక జవాన్లు అయితే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలనుకాపాడి, వారి భద్రతకు భరోసా ఇస్తూ సామాజిక ఆస్తులు రక్షించేది పోలీసులు అని కలెక్టర్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. సోమవారం జిల్లా శాంతిభద్రతల పరిరక్షణకోసం విధుల నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీల తోపాటు అమర వీరుల కుటుంబాలు అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు. అంతకు ముందు కలెక్టర్‌కు ఎస్పీ బొకే అందజేసి స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ దేశానికి ఎనలేని సేవలు అందిస్తూ శాంతిభద్రతల రక్షణలో, అసాంఘిక శక్తుల నుంచి, టెర్రరిస్టుల నుంచి రక్షణ కల్పించడంలో మన కుటుంబాలకు భద్రత కల్పించడంలో నూ అలు పెరగని పోరాటం చేస్తున్నది పోలీసులే పేర్కొన్నారు. దేశ రక్షణలో తన ప్రాణాలను ఫణంగా పెట్టిన పోలీస్ అమర వీరుల పేర్లు గల పుస్తకాన్ని ఎస్పీకి అందించారు. సమాజ రక్షణకు 24 గంటలు విధి నిర్వహణలో ఉంటూ సమాజాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న పోలీసులను ఈ సందర్భంగా అభినందించారు. ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి, శాంతిభద్రతలు కాపాడడం, బందోబస్తు, ఎన్నికలు, అసాంఘిక కార్యక్రమాలు అడ్డుకోవడం, టెర్రరిస్టుల నుంచి భద్రత కల్పించడంలో పోలీస్ పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. పోలీస్ అమర వీరుల సేవలు వెలకట్టలేనివన్నారు. అనంతరం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో కలెక్టర్, ఎస్పీ, పోలీస్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామేశ్వర్, డీఎస్పీ శ్రీనివాసులు, ఉన్నతాధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సంతోష్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత భవనంలోని ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి కలెక్టర్ 65 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులను పరిశీలించిన కలెక్టర్ పరిష్కారానికై ఆయా శాఖల అధికారులకు రెఫర్ చేస్తూ సూచించారు. ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, డీఆర్‌డీఏ ఓబులేసు, జెడ్పీ డిప్యూటీ సీఈవో గోపాల్, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీ ప్రజావాణికి 13 ఫిర్యాదులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 21: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 13 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పరిష్కారానికై ఆయా ప్రాంతాల పోలీస్ అధికారులకు సూచిస్తూ ఆదేశించారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

లింగాల, అక్టోబర్ 21 : చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకున్నది. కుటుంబ సభ్యుల కథనం మేరకు మండలంలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన ఓర్సు సైదమ్మ (35) ఈనెల 13వ తేదీన కుటుంబ సభ్యులతో కలిసి దసరా సద్ది పండుగ చేసుకున్నారు. సాయంకాలం సమయంలో భర్త నిద్రిస్తుండగా మద్యం మత్తులో ఉన్న మృతురాలు బాత్‌రూంలోకి వెళ్లి ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పటించుకున్నది. గమనించిన కుటుంబ సభ్యులు 108అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్ ఏరియా దవాఖానకు తరలించారు. మేరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా దవాఖానకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. మృతురాలికి భర్త లింగస్వామి, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి..

వంగూరు, అక్టోబర్ 21 : హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకున్నది. ఎస్సై మహేందర్ కథనం మేరకు నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రానికి చెందిన బుచ్చాచారి(28) ఆదివారం అర్ధరాత్రి పెట్రోల్‌బంక్ వద్ద తన స్కూటీకి పెట్రోల్ పోసుకొని తిరిగి వస్తుండగా అచ్చంపేట నుంచి కల్వకుర్తి వైపు వెళ్తున్న కారు హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై మండలంలోని తిరుమలగిరి గ్రామ సమీపంలో ఢీకొట్టింది. ఈ ఘటనలో స్కూటీపై వస్తున్న బుచ్చాచారి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బుచ్చాచారికి భార్య నాగమని ఇద్దరు పిల్లలున్నారు. ఈ ఘటనకు కారణమైన కారును స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి..

కల్వకుర్తిరూరల్, అక్టోబర్ 21 : కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకున్నది. కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మార్చాల గ్రామ సమీపంలో జడ్చర్ల- కోదాడ ప్రధాన రహదారిపై గుర్తు తెలియని వ్యక్తి గాయాలతో పడిఉన్నాడన్న సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకొని అతడిని కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెంది ఉండవచ్చని పోలీసులు పేర్కొన్నారు.

రైతులకు అన్ని విధాలా సహకారం అందిస్తాం

- వెల్దండ సింగిల్‌విండో చైర్మన్ భాస్కర్‌రావు

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ భాస్కర్‌రావు

వెల్దండ, అక్టోబర్ 21 : సింగిల్ విండో ద్వారా రైతులకు అన్ని విధాలా సహకారం అంది స్తామని వెల్దండ సింగిల్ విండో చైర్మన్ భాస్కర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో ధాన్యం కొను గోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అత్యధికంగా రుణాలు ఇచ్చిన ఘనత వెల్దండ సింగిల్‌విండో అని పేర్కొన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా సింగిల్‌విండో ధాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు వెంకటయ్య, శేఖర్, జంగయ్య, నాగులునాయక్, రాఘవేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ సాయికుమార్, నాయకులు, రైతులు ఉన్నారు.

అయోడిన్ ఉప్పనే వాడాలి

- డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

బిజినేపల్లి, అక్టోబర్ 21: ప్రతిఒక్కరూ అయోడిన్ ఉప్పనే వాడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి స్వరాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని మంగనూర్‌లో ప్రపంచ అయోడిన్‌లోపాల రుగ్మతల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యానికి సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. మనం తీసుకునే ఆహారంతో అయోడిన్‌లోపం వల్ల గర్భిణుల్లో గర్భస్రావాలు, శిశు జననాల్లో అంగవైకల్యం ఉంటుందన్నారు. అన్ని కూరగాయలు, ఆకుకూరల్లో అయోడిన్ సూక్ష్మపోషకం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కృష్ణమోహన్, డిప్యూటీ డీఎం హెచ్‌వో వెంకటదాసు, శ్రీనివాసులు, నారాయణస్వామి, విజయ్‌కుమార్, మల్లేశ్, భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వృత్తి విద్య నైపుణ్యత శిక్షణకు ప్రవేశాలు

అమ్రాబాద్, అక్టోబర్ 21 : మండలంలోని మన్ననూర్ ప్రభుత్వ ఆర్ఐటీఐలో ఎస్ఎస్‌సీ పూర్తి చేసిన అభ్యర్థులకు వృత్తి విద్య నైపుణ్యత శిక్షణకు ప్రవేశాలను కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌స్వామి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఆర్ఐటీఐ కళాశాలలో కొత్తగా ప్రవేశపెట్టిన కోర్సులలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ ఒక సంవత్సరం, ఇండస్ట్రీయల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ సంవత్సరం, ఆర్టీఎస్ యుసింగ్ అడ్వాన్స్డ్ టూల్స్ సంవత్సరం, బేసిక్ డిసౌనర్ అండ్ వర్క్యువల్ వెరిఫైర్(మెకానికల్) రెండు సంవత్సరాలు, అడ్వాన్స్డ్ సీఎన్‌సీ మెషినింగ్ టెక్నీషియన్ 2 సంవత్సరాలు, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ 2సంవత్సరాలు ఈ కోర్సుల్లో అడ్మిషన్స్ దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు వారి ఒరిజనల్ ధ్రువపత్రాలు ఎస్ఎస్‌సీ, కుల, బోనఫైడ్, స్థానిక, బదిలీ ధ్రువపత్రాలను ఆన్‌లైన్లు అభ్యర్థి ఫొటోతోపాటు http://iti.telangana. gov.in స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలని తెలిపారు. కళాశాలలో ప్రతి రోజు ఉదయం11 గంటలలోపు అన్ని ధ్రువపత్రాలతో కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 21 : 2024-25 విద్యా సంవత్సరానికి గానూ అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం(ఏవోబీఎస్) కింద విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులకు ఉపకార వేతనాలకోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి శ్రావణ్‌కుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 29వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు https://telanganaepass.gov.inలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఆయిల్‌పాం సాగుకు దరఖాస్తుల ఆహ్వానం

కోడేరు, అక్టోబర్ 21 : కొల్లాపూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండలాల్లో ఆయిల్‌పాం పంటను సాగు చేసే రైతులు 2024 రబీ(నవంబర్, జనవరి) గానూ దరఖాస్తులు చేసుకోవాలని ఉద్యానవన శాఖ కొల్లాపూర్ డివిజన్ అధికారి లక్ష్మణ్ సోమవారం తెలిపారు. ఆయిల్‌పాం సాగు చేయదలచుకున్న రైతులు భూమిపట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, పాస్ ఫొటోతో జతపరిచి మూడు కాపీల జిరాక్స్‌లను అందచేయాలని సూచించారు. సీనియర్టీ ప్రకారం రైతులకు మొక్కలను అందజేస్తామన్నారు.

మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ

చేప పిల్లలను పంపిణీ చేస్తున్న ఆంజనేయులు

లింగాల, అక్టోబర్ 21 : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల 12 మత్స్యకార సంఘాలకు చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం 50శాతం రాయితీతో చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా దాదాపు 96 చెరువులు, కుంటల్లో 12.16లక్షల చేప పిల్లలు వదలాల్సి ఉండగా ప్రస్తుతం 6.15లక్షలు చేప పిల్లలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, అధికారులు సైదులు, వెంకటేశ్, గోపాల్, నాయకులు లింగస్వామి, శ్రీనివాసులు, వెంకటయ్య, ఎల్లయ్య, సత్యం, లక్ష్మయ్య, రాము, శ్రీను పాల్గొన్నారు.

నేడు అవగాహన సదస్సు

వనపర్తి టౌన్, అక్టోబర్ 21: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని తేజ కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5గంటల వరకు యువతకు స్వయం ఉపాధి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవగాహన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు సబ్సిడీ రుణ సదుపాయం కల్పించడానికి యువతకు సరైన అవగాహన లేకపోవడంతో ఆశించిన స్థాయిలో సత్ఫలితాలు రావడం లేదన్నారు. జోగుళాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధిపై అవగాహన ఉంటుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు ఎంపీ మల్లు రవి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యేలు హాజరవుతారని తెలిపారు.

పోలీసు అమరవీరుల స్ఫూర్తిని కొనసాగిస్తాం

- ఎస్సై హృషికేష్

పోలీస్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న ఎస్సై హృషికేష్

కొల్లాపూర్, అక్టోబర్ 21 : పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సోమవారం కొల్లాపూర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో పోలీసు అమరవీరులు ఎస్సీ పరదేశి నాయుడు, ఎస్సై శివకుమార్ చిత్రపటాలకు కొల్లాపూర్ ఎస్సై హృషికేష్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అంతర్గత భద్రత కోసం పోలీసులు అనేక త్యాగాలు చేశారని గుర్తు చేశారు. శాంతియుత సమాజం కోసం పోలీసు వ్యవస్థ నిరంతరం శ్రమిస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల స్ఫూర్తితో ప్రజలకు రక్షణగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొల్లాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ భగవద్గీతపై అవగాహన ఉండాలి

భగవద్గీతపై ప్రచారం చేస్తున్న సభ్యులు

లింగాల, అక్టోబర్ 21 : భగవ